

ంచేనమారి
ప్పవల్లి . .
బలిజేపల్లి లక్ష్మీకాంత కవి
బందా కనకలింగేశ్వరరావు
మాస్టర్ విశ్వం, అద్దాల నారాయణరావు
లంకా సత్యం, రేలంగి వెంకట్రామయ్య
కమలాబాయి కోట్నీస్, బళ్ళారి లలిత
కమలా కుమారి, ఇంకా అనేకులు
దర్శకుడు:
సి. పుల్లయ్య
నివారి

## — కథా సంగ్రహం —

భూచక్రిపట్నం రాజుభార్య భూలక్ష్మి సంతానంకై జటంగిముని వరంపొంది నాగుమామిడి చెట్టు ఫలాలు కోయబోతుంది. నాగేంద్రుడు కరువబోవగా సంతానం పొందిన పిమ్మట ఆహారం అవుతానంటుంది. ఏడుగురు పిల్లలు కలిగిన పిమ్మట నాగేంద్రునకు బలిఅవుతుంది. కడగొట్టుబిడ్డ బాలనాగమ్మ. రాజు తిరిగి మందుల మాణిక్యమ్మను వివాహమాడినాడు. మాణిక్యాంబ రాజుకు మందుపెట్టి సవతి బిడ్డలను అడవులపాలు చేస్తుంది. పన్నెండేళ్ళు ఒక గుహలో భూలక్ష్మిభూతం, పిల్లలను రక్షిస్తుంది. కార్యవర్థిరాజు భూలక్ష్మి అన్న కుమారుడు. వేటకువచ్చి బాలనాగమ్మను కలిసికొని అప్పచెల్లెండ్రనుకొని వర్ధిరాజులు ఏడుగురి అప్పచెల్లెండ్రను పెండ్లాడుతారు. కార్యవర్ధిరాజు బాలనాగమ్మను పెండ్లాడుతాడు. వారికి కలిగిన కుమారుడు బాలవర్ధిరాజు.

మాయలమరాఠీ నాగళ్ళపూడి కోట దేశాన్ని మాయచే గగ్గోలు పెట్టుతున్నాడు. బాలనాగమ్మను చెరపెట్టాలని సంకల్పించాడు. ఉంపుడుకత్తె సంగు వద్దంటుంది. మరాఠి వర్ధిరాజులు లేని సమయంలో మోసంచేసి బాలనాగమ్మను కుక్కను చేసి తీసుకొనివెడతాడు. యుద్ధానికి వచ్చిన వర్ధిరాజులను రాళ్ళనుచేశాడు.

కొంతకాలానికి బాలవర్ధిరాజు తల్లిదండ్రులవార్త విని కాళి అనుగ్రహించే చంద్రాయుధంపొంది వారిని విడిపించుటకు బయలుదేరుతాడు. దారిలో పులిరాజు పట్నంలో పులిని చంపుతాడు. కుమార్తెను వివాహమాడవలసిందని బ్రతిమాలిన రాజుతో తల్లిచెర విడిపించి వచ్చెదనని చెప్పి బయలుదేరుతాడు.

నాగేంద్రుని సహాయంతో మాయలమరాఠికి పూలమూలలు కట్టే తంబళ్ళ పెద్ది ఇంట్లో ఆమె మనమడివేషంతో ప్రవేశిస్తాడు. బాలవర్థిరాజు మాలలుకట్టి, మరాఠి మెప్పుపొంది చెరలో తల్లినిదర్శిస్తాడు. మాయలవాని ఆయుస్థానం కనిపెట్టి తనకు తెలియజేయమంటాడు కుమారుడు. మాయలవానిని మాయచే బాలనాగమ్మ గుట్టుతెలిసికొని కుమారునికి తెలియజేసింది. సప్తసముద్రాలు అవతల పాతాళంలోని గుహలో దాచబడిన పంజరంలో వుంది మాయలవాని ప్రాణం. పరమేశ్వరుడు ప్రత్యక్షమై దారిచూపించాడు బాలునికి. పక్షివాహనముపై సముద్రలు దాటి పంజరంలోని చిలకని పట్టితెచ్చి మాయలవాని ప్రాణం హరించాడు. తల్లిచెర విడిపించాడు. తండ్రులను బ్రతికించాడు. మహాపతివ్రత బాలనాగమ్మ అగ్ని పరీక్షకు ఆగింది. బాలవర్థిరాజు పట్టాభిషిక్తుడైనాడు.

—•—

# పాటలు

—o—

## 1. భూలక్ష్మిపూజ పాట

శ్రీజయ జయ గౌరీ రమణా-
శివశంకర పావన చరణా ॥జ॥
జయగణనాథా, నీదయగాదా-
ఫలములు చేకూరె -
సఫలము చేయవె, సంతతి నీవే,
నతజన పరిపాలా,
నాగతి నీవేగా, నాగవరా భరణా ॥శ్రీ॥

---

## 2. కార్యవర్థిరాజు పద్యం

మ॥ ఇదిరక్షావిధినీకు, ఏయవసరంబే
కాని, ఈ గీటు దా।
టెకు సుమ్మీ; మన పానుగంటిపుర
కంతే కాలుపైనాన, చం
ద్రాదినేంద్రాదుల ఆన, దిక్పతి
వితానంబాన. నాప్రాణమా
న, దివారాత్రములాన, ఈనియమము
పాటించు చంద్రాననా॥

---

## 3. ఏడుగురి పిల్లల పాట

నాన్నా మేము ఢిల్లీపోతాం -
నగిషీ బొమ్మలు, కొనుక్కువస్తాం
పిన్నికి మంచి చీరెలు, తెస్తాం -
పంచ రంగుల చిలుకలు తెస్తాం -
దుర్గీముక్కు, కరిపిస్తాం - ఈ
దుర్గీముక్కు కరిపిస్తాం
కీలు గుర్రపు - బండీ తెస్తాం -
గిర్రున తిప్పి, గంతేయిస్తాం -

అడుగేయిస్తాం - ఆటాడిస్తాం ।
వేటాడిస్తాం -
గుఱ్ఱపురౌతు పవుజులు తెస్తాం -
కోట బురుజుపై దుమికిస్తాం -
టపాసు తుపాకి ఢాం మనిపిస్తాం -
జమాబందికి. కమానుపోయి -
తమాషలన్నీ, చూసేస్తాం.

---

4. ## ఏడుగురి పిల్లల పాట

అడుదమే - హాయిగా పాడుదమే
ఈ జలముల గొని చలుదులు తిని
అదె మురళి స్వర సరళీ—మది హాయిగ వీచె -
అడుగో వనమాలి — ఆతడే మనపాలి -
మేలిదైవము కరుణా శాలి

---

5. ## భూలక్ష్మీ దేవి పాట

లాలీ - లాలీ
ప॥ మిము జూచే వా రెవరో
ఉయ్యాల లూచే వా రెవరో లాలీ॥ లాలీ॥
అ॥ పాలొసగే వా రెవరో మిము లాలించే దెవరో॥
చ॥ నాకాలము తీరె, గడువే తేరె
యిదియే తుది లాలీ - విధియిటు జేసెను - దయమాలీ.

---

6. ## ఏడుగురి బాలల పాట

వసంత సుమనో వనము యీ వసంత సుమనో వనము -
కడు వినోదకరమే - మనోహరమె॥ యీవ
లాలనజేసి - లాలబోసి
పాలింతమే యీలతల - పాలింతమే యీ తరుల
గులాబి జాజీ - విలాసవేణి - అలంకరింపగ నౌనే -
ఆ........................ఆ.........

.................................................



బాలనాగమ్మ:—కన్నెతీపె లీడేరె - పున్నాగము లలరారె
కోయిల దోయీ — కోయని..............కోయనికూడి
హాయి, హాయి మనిపాడె—హాహాహాహా యనిపాడె
కుహూ కుహూ యని కూసె - యని ఈవసంత సుమనో ॥

---

7. ## బాలనాగమ్మ జోలపాట

జోజో బాలక, జోజో. నందన
చంద్రకులాభరణ ॥
మంగళగౌరి మాకుల పాలిక -
నిరతముతోడై నినుబోషించునుగా ॥ ॥ జో ॥
చందమామరా - జాబిలిరావే -
రావే వెన్నెల పాయసమీవే ॥ ॥ జో ॥

---

8. ## బాలనాగమ్మ

హా అదిగో - పూలగాలితేరు—తేరికి ముంగలబారులుతీరె-
కారిజమేదారీ - ఈకకారిజమే దారీ ॥ హా - అదిగో ॥
తేరిపైన మాధవు డూరేగె -
తిరువీధుల నడుదారి - వనతరువుల నడుదారి -
లతాసతీ..........హా హా - వనేందిరా................మంగళమే -
ఎదురై స్వాగతమీయగదే - ముదమునమీ - పూవు-లతో-
ముదమునమీ-తేనెలతో మాధవుదేతేరె........ ॥ హా-అదిగో॥

---

9. ## బాలవర్ధిరాజు - కాళీప్రార్థన

మాతా నాతోడ పలుకవేమి ॥ ॥ మాతా ॥
నాయెడ నీదయ రాదుగదే -
నామొఱలేలా వినరావే ॥ ॥ మాతా ॥
దీనుల బ్రోచే దేవతవనిగా - విను నేజేరితి దేవీ -
కల్లమాటలేనా - నాతల్లిని గనలేనా -
పొల్లుమాటలేనా - నాతల్లిని గనలేనా -
మాతా, మాతా, మాతా, మాతా ॥

---

## 10. చాకలతిప్పడి - భార్యపాట

తిప్పడు:— అడిలాటోన్ని యీడిలాటొన్నీ -
అనుకున్నవా. యీతిప్పడంటే
ఏమైనా తెలుసుకున్నవా -

నీతాలి:— అ అ, - ఏటి - నీ గొప్ప
తెల్లారి లెగుస్తావు - తందనాలాడ్తావు
తే, తే, మంటావు - ఏడబోయి తెచ్చేది
బోయిల్లోకి పుల్లలులేవు - యింట్లోకి బత్తెంలేదు-
ము: నీబు గుడ్డలన్నీ మురిగిపోతున్నాయి -
కరణమయ్యగుడ్డలన్నీ కాగిపోతున్నాయి -
పద, పదరా, రేవుకి ॥

తిప్పడు:— ఛీ, పో, రాను
ఎవళ్ననుకున్నావు - తిప్పడంటే తిప్పడా
కొండమీది అప్పడా - వహ్వారీ తిప్పడూ
తిప్పి, తిప్పికొట్టేస్తాడూ - మున్నూరి గ్రామాలన్నీ
ముంచి పారేస్తాడు -
ధీరుడు - అల్లవీరుడు - శూరుడు - తిప్పడూ తిప్పడూ ॥

---

## 11. తిప్పడు పాట

పులి చంపిన యిదానం మారాజా
నాను యివరముగ సెపుతాను యినుకోండి
మామయ్య -
అబ్బా నా గొప్పతనము కాలిపోను
మా రాజా -
పెద్దవీరుణ్ని - ధీరుణ్ని - మారుణ్ని
శూరుణ్ని ॥పులి॥
రోసముతో నెగిసానా, మీసా లొడెసేనా
తలుపులమ్మ పేరుచెప్పి తందాన లాడాన -
బారెడు బల్లెం తీసి కాతా పూనానా
పట్టుపట్టి పొడిశానా - ముమ్మారు మూలిగింది -
ముడుసుకు పోనాది ॥ ॥పు॥

---



## 12. బాలనాగమ్మ - కార్యవర్ధిరాజు పాట

బాలనాగమ్మ:— హా .................................
హా .................................
అవందమదియేదో - అలంబనం బేదో -
ఆనందమదియేదో - అందాల నిధికాదో.
కార్యవర్ధి:— నీయందె - ఆనందమో మందయానా -
బాల:— అదేనా -
కార్య: -- పందేహ మిందేల - అందాల బాలా -
బాల: — నమ్మజాలా -
కార్య:— నీకైన వాలారు - నీకన్నులాన -
కార్య:— ఆశా వశంబే యీ జీవిక -
బాల:— రాగానులీల, ఆశేగదా -
కార్య: — నా జీవితాశ నీవేగదా -
బాల: — ఆశాఫలంబే నీవేకదా -
కార్య:— ఆనంద చంద్రిక నీవే -
బాల: — ఆనంద చంద్రుడ వీవే -
యిద్దరు:— ఆనంద మిదె కాదా -
అందాల నిధి కాదా -

---

## 13. బాలవర్ధిరాజు పద్యం

అంబుధినిషంగ దీనదయాంతరంగ
నీకు నర్ధాంగి యీ భవానీపవిత్రి
దారి చూపించె చంద్రాయుధం బొసంగి.
కడమ పనియెల్ల నీవంతు, కష్టవార్ధి
వేగ దాటింపవే నన్ను వృషతురంగ॥

---

## 14. బాలనాగమ్మ పాట

తనయుని గతియేమో - హానా॥ తి॥
కనుచేగాని - కపరా..యె

మనసే తీరక పోయె ।
అమ్మాయని నను పిలిచే ఆనందము గన్నానా
ఆటలపాటల - అరసితినా ।
ఎందున్నావో - సుకుమారా ।
వినుగని ఎన్నో యేళ్ళాయె ॥ తవ॥

---

15. రాణిసంగు పాట

నా సొగసే - కుసుమందే - యనుడు గాదా -
వాపవ్వదె - మరుదే - బానిసగాదా -
నా దాసుడు గాదా - బానిసగాదా॥ నాసొ॥
పొందామర లీ కనులే ఏలు జగాలు
అందా లొలికే చుబకే మరుశిఖరాలు-
ఒయ్యారములీ - నడలే అహా॥
నెయ్యవరాలు -
[illegible]
ఎందో అందాలగోరి వెతుకు షికారి -
ఇందే నా దరికి జేరు ప్రేమవిహారి -
ఇందే ఆనందము -
ఆనంద సుధలనందు ఓయూరి ప్రేమవిహారి -

---

16. రాణిసంగు పాట

సంతోషమున మనరాదా
చింతలతో చేయనె నాసిది ॥సంతో॥
అందని ఫలమునకేలా ఆశని దురాశ రారా
అందిన, యది [illegible] - ఆత్మయుంబని ॥సంతో